## క్లుప్తంగా

### 328 మందికి వైద్య పరీక్షలు



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు మహోన్నత్, మాధురి

సామర్లకోట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ సైఫుల్లా, వి.కొండలరావుల పర్యవేక్షణలో జరిగిన వైద్య శిబిరంలో 328 మందికి బీపీ, సుగర్ పరీక్షలతో పాటు కంటి పరీక్షలు చేశారు. డాక్టర్లు ఎస్.మహోన్నత్, ఎన్.మాధురి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నేతల హరిబాబు, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు థామస్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు డయల్ యువర్ కమిషనర్

కాకినాడ సిటీ: నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాలు ఈ నెల ఆరో తేదీ సోమవారం నిర్వహిస్తున్నట్టు నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్‌కు ఫోన్ ద్వారా వచ్చే సమస్యలను నమోదు చేసుకుంటారన్నారన్నారు. అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో నేరుగా నగర ప్రజలు అందించే సమస్యల అర్జీలను స్వీకరిస్తామని కమిషనర్ భావన తెలిపారు. నగర ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి

| గ్రామ సచివాలయం | ఫోన్ నెంబర్ |
|---|---|
| ఉప్పాడ- 1 | 9951422177 |
| ఉప్పాడ-2 | 6304179606 |
| ఉప్పాడ-3 | 6976476445 |
| ఉప్పాడ-4 | 9494464562 |
| కొత్తపల్లి | 9949470886 |
| కొమరగిరి-1,2 | 9492143912 |
| రమణక్కపేట | 8185994997 |
| శ్రీరాంపురం | 8185994997 |
| కొండెవరం-1 | 9492834413 |
| కొండెవరం-2 | 8886384494 |
| మూలపేట | 9133666825 |
| నాగులపల్లి-1,2 | 9493288248 |
| అమీనాబాద్ -1 | 8555818794 |
| అమీనాబాద్-2 | 8332006890 |
| యండపల్లి-1 | 9949563505 |
| యండపల్లి-2 | 9391545575 |
| గోర్స | 9392881512 |
| పొన్నాడ-1 | 9704397769 |
| పొన్నాడ-2 | 8106235468 |
| కుతుకుడుమిల్లి | 9493982629 |
| వాకతిప్ప | 9618788873 |
| అమరవిల్లి | 9059551199 |
| కొత్తమూలపేట | 9666855856 |
| పాత, కొత్త ఇసుకపల్లి | 9154403429 |

### కొత్తపల్లి మండల అధికారులు

| | |
|---|---|
| తహసీల్దార్ | 91542 47464 |
| ఎంపీడీఓ | 94401 13090 |
| ఇంజినీర్ | 99890 78030 |
| ఎలక్ట్రికల్ ఏఈ | 94408 12642 |
| హౌసింగ్ ఏఈ | 70939 30455 |
| ఈఓసీఆర్డీ | 99489 27333 |
| ఉపాధి హామీ పథకం ఏపీఓ | 83744 46378 |
| డ్వాక్రా ఏపీఎం | 89788 81622 |
| ఎస్సై | 94409 00752 |
| సీఐ పిఠాపురం | 94407 96523 |
| వ్యవసాయ శాఖ ఏఓ | 83310 56594 |
| కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్ | 99890 69546 |
| నాగులపల్లి పీహెచ్‌సీ డాక్టర్ | 98497 28671 |
| కొమరగిరి పీహెచ్‌సీ డాక్టర్ | 92466 90633 |
| ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ | 89858 28380 |
| ఎంఈఓ | 92467 34465 |
| ఐసీడీఎస్ సీడీపీఓ | 94408 14692 |
| ఇరిగేషన్ జేఈ | 83310 75078 |

### సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

| | |
|---|---|
| **మున్సిపాలిటీ** | |
| మున్సిపల్ కమిషనర్ | 98499 05808 |
| మున్సిపల్ మేనేజర్ | 98499 07118 |
| మున్సిపల్ డీఈ | 96769 68282 |
| మున్సిపల్ ఏఈ | 98499 07122 |
| మున్సిపల్ ఆర్వో | 98499 07120 |
| మున్సిపల్ ఆర్ఐ | 90146 00920 |
| మున్సిపల్ టీపీఓ | 98499 07123 |
| శానిటరీ ఇన్‌స్పెక్టర్ | 77024 48282 |
| అకౌంట్స్ ఆఫీసర్ | 98499 02447 |
| **ప్రభుత్వాస్పత్రి** | |
| సూపరింటెండెంట్ | 80082 88125 |
| పశు సంవర్ధక శాఖ ఏడీ | 94418 60299 |
| తహసీల్దార్ | 98499 03876 |
| ఎంఈఓ-1 | 85558 71069 |
| ఎంఈఓ-2 | 94410 73418 |
| ట్రాన్స్‌కో ఏడీఈ | 94408 12600 |
| ట్రాన్స్‌కో ఏఈ | 94408 12634 |
| ట్రాన్స్‌కో ఏఈ రూరల్ | 94408 12686 |

# ప్రభుత్వ భూమిలో ప్రైవేటు దందా

- వాకింగ్ ట్రాక్‌పై ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు!
- మున్సిపాలిటీ అనుమతి లేకుండా పనులు
- కల్యాణ మండపం కోసం నిర్మాణం



నీలమ్మ చెరువు గట్టు వాకింగ్ ట్రాక్‌పై ప్రైవేటు కల్యాణ మండపం కోసం ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు వేసిన స్తంభం



నిరుపయోగంగా ఉన్న నీలమ్మ చెరువు

సామర్లకోట: నిత్యం తాము వాకింగ్ చేసే ట్రాక్‌పై ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయనుండడంతో వాకర్లు ఆశ్చర్యపోతున్నారు. నీలమ్మ చెరువు అభివృద్ధిలో భాగంగా గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రూ.60 లక్షల 14వ ఆర్థిక సంఘ నిధులతో వాకింగ్ ట్రాక్, చెరువు రివిటింగ్ పనులు చేశారు. ఇంతలో ప్రభుత్వం మారడంతో చెరువును ఆనుకుని ఓ కల్యాణ మండపం నిర్మాణానికి సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. ఇదే జరిగితే ఒక వైపు చెరువు, మరో వైపు ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రమాదం పొంచి ఉంటుందనే విమర్శలు ఉన్నాయి.

**అనుమతి లేకుండా ఏర్పాట్లు....**

మున్సిపాలిటీ స్థలంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసే సమయంలో మున్సిపాలిటీ అనుమతి పొందాలి. అవేమీ లేకుండా ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్‌పార్మర్‌తో వాకర్లు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది.

**ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు సరికాదు**



వాకింగ్ ట్రాక్ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు తగదు. కల్యాణమండపం స్థలంలోనే దానిని ఏర్పాటు చేసుకోవాలి. మున్సిపాలిటీ స్థలంలో ఒకసారి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తే దానిని మార్చడానికి ఎస్టిమేట్ చార్జీలు మున్సిపాలిటీ భరించాల్సి ఉంటుంది.

– నమ్మి శ్రీనివాసు, చిరు వ్యాపారి, సామర్లకోట.

**మున్సిపాలిటీ అనుమతి లేదు**



నీలమ్మ చెరువు వాకింగ్ ట్రాక్‌పై ట్రాన్సుఫార్మర్ ఏర్పాటుకు మున్సిపాలిటీ అనుమతి లేదు. ఈ విషయం తమ దృష్టికి రాలేదు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాట్లను పరిశీలించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశిస్తాం. విద్యుత్ డీఈతో కూడా మాట్లాడతాం. కల్యాణ మండపానికి చెందిన స్థలంలోనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసుకొవాలి.

– ఎ.శ్రీవిద్య, మున్సిపల్ కమిషనర్, సామర్లకోట

### మరిడమ్మతల్లి ఆలయానికి భక్తుల రద్దీ



అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తులు

పెద్దాపురం: స్థానిక మరిడమ్మ తల్లి ఆలయాన్ని ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మిల ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. ఈఓ విజయలక్ష్మి మాట్లాడుతూ పట్టణానికి చెందిన కొత్త విశ్వజిత్ సహకారంతో అన్నదానం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అదే విధంగా సంక్రాంతి సందర్భంగా సోమవారం అమ్మవారి తొలి గరగలను పుట్టిల్లైన సామర్లకోటకు సాగనంపనున్నామని, భక్తులందరూ ఈ ఉత్సవంలో భాగస్వాములు కావాలని ఈఓ విజయలక్ష్మి కోరారు.

# విరగబూసిన మామిడి పూత

- ఆశాజనకంగా దిగుబడి
- నియోజకవర్గంలో వెయ్యి ఎకరాల్లో సాగు



కొత్తమూలపేటలో విరగపూచిన మామిడి పూత

కొత్తపల్లి: మండలంలో ఈ ఏడాది విరగపూచిన మామిడి పూత రైతుల్లో కొత్త ఆశలు చిగురింపజేస్తున్నాయి. ఎక్కడ చూసినా మామిడి చెట్లు పూతతో విరబూసి కనిపిస్తున్నాయి. పూత దశ నుంచి నష్టాలు ప్రారంభం కావడంతో మామిడి రైతులకు గత ఏడాది నష్టం వాటిల్లింది. దిగుబడి పూర్తిగా తగ్గిపోవడంతో మామిడి పళ్ల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. అయితే రైతులు మాత్రం నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఏడాది వాతావరణ అనుకూలించే పరిస్థితులు కనిపించడంతో పాటు మామిడి పూత ఆశాజనకంగా ఉండడంతో రైతులు పూతను కాపాడుకునేందుకు అనేక క్రిమి సంహారక మందులను వెదజల్లుతున్నారు. ప్రస్తుతం పూతపై మంచు ప్రభావం పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది దిగుబడి ఆశాజనకంగానే ఉండవచ్చని రైతులు అభిప్రాయపడుతున్నారు. గ్రామాల్లో ఉండే రైతులకు వ్యవసాయాధికారులు పలు సూచనలు, సలహాలను అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. నియోజకవర్గంలో సుమారు 1000 హెక్టార్లలో మామిడి సాగవుతోందని గొల్లప్రోలు వ్యవసాయ శాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు.

# ఆత్మీయ కలయిక.. ఆనంద డోలిక..



ఫొటో దిగిన పూర్వ విద్యార్థులు

- పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొత్తపల్లి: పిఠాపురంలో ఉన్న ఆంధ్ర కేసరి ప్రకాశం మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన 1978–79 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు పాఠశాల వద్ద ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 47 ఏళ్ల తరువాత తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకున్నారు. ఒకరికొకరు అప్యాయంగా పలకరించుకుని అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అందరు కలిసి మధ్యాహ్నం భోజనాలు చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆటపాటలతో ఆనందంగా గడిపారు. అప్పటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ 47 ఏళ్ల క్రితం విద్యను బోధించిన తమను గుర్తు పెట్టుకుని ఆప్యాయంగా ఆహ్వానించడం గొప్ప విషయం అన్నారు. పాఠశాలలో రూ.2 లక్షలలో నిర్మించిన స్టేజ్‌ను అప్పటి ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ ఆత్మీయ కలయికకు కృషిచేసిన విద్యార్థులను ఉపాధ్యాయులు, అప్పటి సిబ్బంది అభినందించారు.

### సమస్యలు ప్రశ్నిస్తే నోటీసులా?



రాయుడు మోజెస్‌బాబు

సామర్లకోట: మండల పరిధిలో పనసపాడు గ్రామంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు శ్మశానం ఎక్కడని ప్రశ్నించినందుకు తనకు నోటీసులు ఇస్తున్నారని శెట్టిబలిజ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రాయుడు మోజెస్‌బాబు ఆరోపించారు. ఆదివారం సాయంత్రం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గ్రామంలో 233 సర్వే నెంబర్‌కు చెందిన బడి బాట స్థలం ఆక్రమణకు గురైందని, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని కలెక్టరుకు ఫిర్యాదు చేయగా రెవెన్యూ అధికారులు విచారణ చేశామని చెప్పుతున్నారని అన్నారు. విచారణకు సంబంధించిన పత్రాలు అడిగితే అచ్చంపేటకు చెందిన పెద్దలు, పనసపాడుకు చెందిన నాయకులు తనకు నోటీసులు పంపడంతో పాటు బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై దర్యాప్తు చేసి, గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలన్నారు. పేద ప్రజలకు న్యాయం చేయకపోతే కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తానని ఆయన హెచ్చరించారు

### బీజేపీ మండల అధ్యక్షురాలిగా పుష్పలత



సామర్లకోట: మండల బీజేపీ అధ్యక్షురాలిగా పెంకే పుష్పలత ఎన్నికైనట్టు బీజేపీ నియోజకవర్గ నాయకురాలు తుమ్మల పద్మజ తెలిపారు. ఆదివారం ఉండూరు గ్రామంలో జరిగిన మండల స్థాయి సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొక్కిలిగడ్డ గంగరాజు ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకుల సమక్షంలో పుష్పలతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా బీజేపీ నాయకుడు కొడూరి లక్ష్మీనారాయణ, విత్తనాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 24 నుంచి రాష్ట్ర స్థాయి నాటక కళాపరిషత్ పోటీలు



నాటక పరిషత్ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్ఐ మౌనిక

పెద్దాపురం: ఈ నెల 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకు మండలంలోని చంద్రమాంపల్లి గ్రామంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి నాటక కళ పరిషత్ పోటీలను జయప్రదం చేయాలని ఎస్ఐ మౌనిక అన్నారు. స్నేహా ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించే నాటక పోటీల కరపత్రాన్ని ఆదివారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్నేహా ఆర్ట్స్ అధ్యక్షులు గొందేశి రాజా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నాటకాల ద్వారా మానవ సంబంధాలను మెరుగుపరచుకోవచ్చని పేర్కొన్నారు. వీటిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు. గొందేశి రాజా, కేదారి నాగు మాట్లాడుతూ కళ కళ కోసం కాదు, కళ ప్రజల కోసం, ప్రగతి కోసమన్నారు. కళలు మానసిక ఉల్లాసం కోసమే కాదని, జనగ జాగృతి కోసం, చైతన్యం కోసమన్నారు. వీటిలో నాటకం చాలా శక్తివంతమైనదని, నాటకం సమస్యలకు కారణాలను, వాటి పరిష్కార మార్గాలను కళ్లకు కట్టినట్లు చూపిస్తుందన్నారు. దీనికై నాటకం పల్లెపల్లెకు చేరువ కావాలని భావిస్తూ కొన్ని నాటకాలను ప్రదర్శిస్తూ నాలుగేళ్ల కిందట పరిషత్‌ను ఏర్పాటు చేయాలని స్నేహా ఆర్ట్స్ భావించిందన్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఏడు నాటికల ప్రదర్శన ఉంటుందని రాజా తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాడ పాపేశ్వరరావు, మంతెన సత్తిబాబు, పాలాని సత్తిబాబు తదితరులున్నారు.

# రహదారి నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ ఎస్సై గరగారావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై గరగారావు

సామర్లకోట: వాహన చోదకులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్సై అడపా గరగారావు అన్నారు. మండల పరిధిలో మోటారు సైకిల్ మెకానిక్ షాపుల యజమానుల సంఘ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పెద్దాపురం రోడ్డులో ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసుకున్న యూనియన్ సమావేశానికి సంఘ అధ్యక్షుడు మహమ్మద్ అనిఫ్ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహన చోదకులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అలాగే వాహనాలు నడిపే సమయంలో మద్యం సేవించడం నేరమని హెచ్చరించారు. కారు నడిపే వారు తప్పని సరిగా సీటు బెల్టు ధరించాలన్నారు. అతివేగం ప్రమాదమని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించాలని సూచించారు. రోడ్డు దాటే సమయంలో రోడ్డుకు ఇరువైపులా వచ్చే వాహనాలను గమనించాలన్నారు. మోటారు సైకిళ్లపై ముగ్గురు ప్రయాణించడం నిషేధమన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ ప్రయాణించడం చట్టరీత్యా నేరమని, ప్రమాదాలకు కారణమని సూచించారు. ఈ విషయాలను మోటారు సైకిల్ మెకానిక్ దుకాణాల యజమానులు గమనించడంతో పాటు వాహన చోదకులు మరమ్మతులకు వచ్చిన సమయంలో వారికి వివరించాలని సూచించారు. ఎడమ చేతి వైపు మాత్రమే వాహనాలు వెళ్లడం వలన ప్రమాదాలు తక్కువగా ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నిక జరిగింది.

### మాజీ ఎంపీ తోటకు నివాళి

పెద్దాపురం: కాకినాడ పార్లమెంట్ మాజీ సభ్యుడు తోట గోపాలకృష్ణ పెద్దాపురం నియోజకవర్గానికి అందజేసిన సేవలు ఎనలేనివని పలువురు వక్తలు అన్నారు. స్థానిక సినిమా సెంటర్‌లో ఆయన 13వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి వాసు మాట్లాడుతూ నియోజకవర్గం, కాకినాడ పార్లమెంట్ పరిధిలో పలు ప్రాంతాలను అభివృద్ధి చేసిన ఘనత గోపాలకృష్ణకే దక్కుతుందన్నారు. అటువంటి నేతను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తొలుత ఆయన విగ్రహానికి వారు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పెదిరెడ్ల సతీష్, ప్రిన్స్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

### కొత్తపల్లి మండలంలో గ్రామ రెవెన్యూ అధికారుల ఫోన్ నెంబర్లు

కొత్తపల్లి:

| | |
|---|---|
| అమీనాబాద్-1 | 7386077149 |
| అమీనాబాద్-2 | 7780567256 |
| గోర్స | 9849656965 |
| ఇసుకపల్లి | 9849731604 |
| కొమరగిరి-1 | 9704528158 |
| కొమరగిరి-2 | 9502081478 |
| కొండెవరం-1,2 | 9292353211 |
| అమరవల్లి | 9603221139 |
| కొత్తపల్లి | 99517307454 |
| కుతుకుడుమిల్లి | 7382541185 |
| మూలపేట | 8520884631 |
| నాగులపల్లి-1,2 | 9573988008 |
| పొన్నాడ-1 | 9182201374 |
| పొన్నాడ-2 | 8179709758 |
| రమణక్కపేట | 9603219368 |
| శ్రీరాంపురం | 9603219368 |
| ఉప్పాడ-1 | 9959218940 |
| ఉప్పాడ-2, 3 | 7901016867 |
| ఉప్పాడ-4 | 9866866439 |
| వాకతిప్ప | 9533535365 |
| యండలల్లి-1 | 9398426606 |
| యండపల్లి-2 | 9573252965 |

# కాకినాడ రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం



సామర్లకోట-కాకినాడ రోడ్డులో ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహన చోదకులు

సామర్లకోట: స్థానిక కాకినాడ రోడ్డులో ఆదివారం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కాకినాడ రోడ్డులో మాధవపట్నం శివారు నుంచి వీకే రాయపురం వరకు అడుగడుగునా గోతులు ఏర్పడటంతో ఆదివారం ట్రాఫిక్ ఉండదనే లక్ష్యంతో గోతులు పూడ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాంతో కాకినాడ రోడ్డులో వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ స్తంభించింది. దాంతో వాహన చోదకులు గంట సేపు ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆదివారం కావడంతో అనేక మంది తమ తమ కుటుంబ సభ్యులతో షాపింగ్‌లకు బయలుదేరి ట్రాఫిక్‌లో చిక్కుకుని సకాలంలో గమ్యాలకు చేరుకోలేకపోయారు. ట్రాఫిక్ ఎస్సై గరగారావు తన సిబ్బందితో వచ్చి ముత్యాలమ్మ ఆలయం సమీపంలో అచ్చంపేట ఫ్లైఓవర్ మీదుగా వాహనాలను అచ్చంపేట జంక్షన్‌కు తరలించి ట్రాఫిక్‌కు క్రమబద్ధీకరించారు.

# హైందవ శంఖారావానికి తరలిన జనం



గొల్లప్రోలు నుంచి సభకు తరలి వెళ్తున్న హిందువులు

కొత్తపల్లి: విజయవాడలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైందవ శంఖారావం, హిందూ జాగృతి భారీ బహిరంగ సభకు పిఠాపురం నుంచి ఆదివారం భారీగా తరలివెళ్లారు. గొల్లప్రోలు మండలంలో చేబ్రోలు, దుర్గాడ, ఏకే మల్లవరం, విజయనగరం తదితర గ్రామాల నుంచి భారీగా హిందువులు బయలుదేరి వెళ్లారు. సభకు వెళ్లే వారికి ఆహారం, తాగునీరు ఏర్పాటు చేశారు. సభకు వెళ్లిన వారిలో మామిడాల సూరిబాబు, కడిమిశెట్టి భాస్కరరెడ్డి, తట్టపర్తి చక్రవర్తి, సుంకర సోమన్న దొర, పాలపర్తి శంకర్, ఆమర్తి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

### 137 మంది బైండోవర్

కాకినాడ క్రైం: రేషన్ బియ్యం విక్రయదారులపై పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. గత నెల నుంచి ఆదివారం వరకూ మొత్తం 137 మందిని బైండోవర్ చేశామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరు గతంలో బియ్యం అక్రమ రవాణాకు పాల్పడ్డారన్నారు. వీరిని బైండోవర్ చేయడం ద్వారా బియ్యం అక్రమ రవాణాకు చెక్ పెట్టే చర్యలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.

# ప్రకృతి సాగుతో అధిక ఆదాయం



రాయవరంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇస్తున్న అధికారులు

- జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఇలియాజర్

కొత్తపల్లి: ప్రకృతి వ్యవసాయంతో ఖర్చు తగ్గించుకోవడంతో పాటు అధిక ఆదాయం సమాకూరుతుందని ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఇలియాజర్ అన్నారు. రాష్ట్ర స్థాయి శిక్షణలో భాగంగా పి.రాయవరంలో రైతు కె.కృష్ణ పొలంలో సాగు చేస్తున్న ఫిష్ పడే మోడల్ వ్యవసాయంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 23 జిల్లాల నుంచి ఎన్‌పీఎంలకు మూడు రోజుల పాటు శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. మోడల్ ప్రధాన పంటవరితో పాటు వరి చుట్టూ చేపల పెంపకంతో పాటు వాటి చుట్టూ పండ్ల మొక్కలు, కాయగూరలు, ఆకుకూరలు, తీగ జాతి సుమారు 60 రకాలు పెంచినట్టు తెలిపారు. ఈ శిక్షణలో ప్రకృతి సాగు పద్ధతులతో వివిధ పంటలలో వచ్చే పురుగులు, తెగుళ్ల యాజమాన్య చర్యలు, కషాయాలు, జీవామృతం, పెరుగుదలకు అవసరమైన పంచగవ్య, సప్త ధాతు కషాయం, మీనామృతం, కోడి గుడ్డు నిమ్మరసం, ద్రావణం వంటి వాటిపై శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ కన్సల్టెంట్ జానకి, బుజ్జిబాబు, జిల్లా అడిషనల్ డీపీఎం సత్యనారాయణ, ఎన్ఎఫ్ఏ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సోమకాసుర సంహారం-మత్స్యపురాణ వైశిష్ట్యం

బోట్‌క్లబ్: అవగాహన రాహిత్యంతో సోమకాసురుడు మింగిన వేదాలను విష్ణుమూర్తి మహా మత్స్యావతారుడై రక్షించడం మత్స్యపురాణంలో ప్రధాన విషయమని విశ్రాంత తెలుగు పండితులు దీక్షితుల సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక రామారావుపేటలో ఆదివారం గొట్టుముక్కల వెంకట సత్యనరసింహశాస్త్రి అధ్యక్షతన అష్టాదశ పురాణ పరిచయం నిర్వహించారు. యుగాంత ప్రళయం, మహా మత్స్య సాయంతో ప్రళయానంతర సృష్టి జరగడం, ముక్త క్షేత్రమైన వారణాసి విశేషాలు, వివిధ దానాలు, వాటి ఫలితాలు మత్స్యపురాణ విశేషాలన్నారు. గొట్టుముక్కల నరసింహశాస్త్రి మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి ఇదే వేదికపై ఒక్కొక్క పురాణంపై ప్రతి ఆదివారం సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకూ పరిచయ ఉపన్యాసాలను సాగుతాయని, ప్రతి ఒక్కరూ ఈ ఉపన్యాసాలను వింటూ తమ పురాణ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో కాకరపర్తి దుర్గాప్రసాద్, కాశీభొట్ల సత్యనారాయణ, సరిపెల్ల శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.